# విద్య, వైద్యం, గృహనిర్మాణంపై దృష్టి

## తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోపై దిశానిర్దేశం

### ఖర్గేతో ఎస్సీ, ఎస్టీ నాయకుల సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబో తుందని విద్య, వైద్యం, గృహనిర్మాణంపై దృష్టి కేంద్రీకరించాలని మాకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే దిశ నిర్ధేశించారని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తెలిపారు. న్యూఢిల్లో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖార్గేతో తెలంగాణ ఎస్సీ ఎస్టీ నాయకులు ఆదివారం సమావేశం అయ్యారు. అనంతరం భట్టి విక్రమార్క సమావేశానికి చెందిన అంశాలు విలేఖరులకు తెలిపారు. ఇబ్బడి ముబ్బడిగా హామీలు ఇవ్వకూడదని ముందు బడ్జెట్‌ను అధ్యయనం చేయాలని మల్లికార్జున ఖార్గే హితవు చెప్పారని భట్టి వివరించారు. రాజకీయంగా సామాజికంగా తెలంగాణలో వెనుకబడిన అణగారిన వర్గాలకు చేయూత ఇవ్వడానికి వీలుగా ఎన్నికల ప్రణాళిక వుండాలని ఖార్గే సూచనలు చేశారని భట్టి తెలిపారు. ఈనెల 26న చేవెళ్ళలో జరపతలపెట్టిన బహిరంగసభతో పాటు ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అంశాలపై ఆయన సుదీర్ఘంగా తెలంగాణ నాయకులతో చర్చించారు. శాసనసభ పక్షనేత భట్టీవిక్రమార్క, ఏఐసిసి నాయకులు, సంపత్‌కుమార్‌లు ఎస్సీల జీవనోపాధులు పెంపొందించి స్వాలంభన సాధించే రీతిలో విధానాలు వుండేలా అనేక అంశాలు మల్లికార్జునఖర్గేకు వివరించారు.

# కెసిఆర్ పాలనలో అంతా అవినీతిమయం

- ప్రభుత్వ భూములను స్వాహా చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఆగస్టు 20, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు స్వస్తి పలికి అవినీతి రహిత పాలన కోసం ప్రజలు బిజెపిని బలపర్చాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి మెట్రో ట్రక్ పార్క్ వద్ద గల ఖాళీ స్థలంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ బిజెపిలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. ఒకప్పుడు కూకట్‌పల్లి అంటే బిజెపి అనే నానుడి ఉండేదని ప్రజల అండదండలతో తిరిగి మళ్ళీ బిజెపి పూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో దేశంలో 12లక్షల కోట్లు కాంగ్రెస్ పార్టీ దోపిడి చేసిందని ఆరోపించారు. అవినీతి అక్రమాలతో కాంగ్రెస్ పార్టీ రాజ్యమేలిందని, అప్పట్లో ప్రజలందరూ అభద్రత భావంతో బతికారని చెప్పారు. అవినీతి రహిత రాజ్యస్థాపన కోసం నరేంద్రమోడీ ప్రధానిగా ఉన్నారనీ నరేంద్రమోడీ ఒక్క రూపాయి అవినీతి లేకుండా పాలన కొనసాగుతోందని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడీ నాయ కత్వంలో భవిష్యత్తులో కూడా నీతివంతమైన పాలన అందిస్తోందన్నారు. దేశ ప్రధాని అవుతానని ప్రగల్భాలు పలుకుతున్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రగతిభవన్‌లో కలలు కంటుండం విడ్డూరంగా ఉందన్నారు. దరిద్రమైన కెసిఆర్ పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని, తెలంగాణ ప్రజలను కెసిఆర్ బానిసలుగా చూస్తున్నాడని ఆరోపించారు. ఇచ్చిన హామీలను విస్మరించి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. ప్రభుత్వ భూములను ఎక్కడపడితే అక్కడ కబ్జా చేసిన ఘనత బిఆర్ఎస్ శ్రేణులదేనన్నారు. 9ఏళ్ళుగా బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు దోపిడికి గురయ్యారున్నారు. కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మజిలీస్ పార్టీకి ఓటు వేసినట్లేనని మోడీ నాయకత్వంలో తెలంగాణలో మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పొన్నాల హరీష్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్‌రావు, అద్వానీ సూర్యరావు, వై.పద్మయ్య, మూసాపేట కార్పోరేటర్ మహేందర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

# కల్తీ నెయ్యి తయారీదారుడి అరెస్టు

## 45 కిలోలు స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు





మోండా మార్కెట్‌లో కల్తీ నెయ్యిని తయారు చేస్తున్న నిందితుడు నవీన్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** డాల్డా, ఫామాయిల్ మిక్స్ చేసి ఆవు నెయ్యి అని మభ్యపెడుతూ కల్తీ నెయ్యిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఉత్తర మండలం టాస్క్ ఫోర్స్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని మోండా మార్కెట్ పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మోండా మార్కెట్‌లోని మారుతీ వీధిలో నివాసం ఉంటున్న పెరుమాల్ నాచీ మూతూ నవీన్ (28) అనే వ్యక్తి మూడు నెలల క్రితం వివాహం అయింది. అప్పులు ఎక్కువైనందు వల్ల గత రెండు నెలల నుంచి తన ఇంటో ్లనే డాల్డా, ఫామాయిల్ మిక్స్ చేసి ఆవు నెయ్యి అని విక్రయిస్తున్నాడు. అయితే అవు నెయ్యి మారె ్కట్‌లో 700 రూపాయలకు కిలో ధర ఉండగా నవీన్ 500 రూపాయలకు కిలో కొప్పున కల్తీ నెయ్యిని మోండా మార్కెట్‌లోని పూజా స్టోర్‌లలో విక్రయిస్తు న్నాడు. నవీన్ అనే వ్యక్తి తన ఇంట్లోనే కల్తీ నెయ్యి విక్రయిస్తున్నాడని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు ఉత్తర మండలం పోలీసులు ఆదివారం ఆ ఇంటిపై దాడి జరిపి 45 కిలోల మూడు డబ్బాలలో ఉన్న కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకొని మార్కెట్ పోలీసులకు అప్పగించారు. 2019లో చిలుకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో నవీన్‌పై కల్తీ నెయ్యి తయారు చేసే కేసులో కూడా ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఆవు పాలతో తయారు చేసిన స్వచ్ఛమైన నెయ్యి అనే విధంగా విక్రయించే డబ్బాలకు స్టిక్కర్లు వేసి ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును మార్కెట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# భగ్గుమన్న ఉమ్మడి ఆదిలాబాద్

## రణరంగాన్ని తలపిస్తున్న నిర్మల్

## ఐదో రోజుకు చేరిన మహేశ్వర్‌రెడ్డి ఆమరణ దీక్ష



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ మున్సిపాలిటీ నూతన మాస్టర్ ప్లాన్(జిఓ220)ను రద్దు చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో బిజేపీ కార్యకర్తలు శనివారం ఆందోళనకు దిగారు. నిరసన తెలియజేస్తున్న కార్యకర్తలపై లాఠీ చార్జీ చేశారు. చాలా మంది కార్యకర్తలు గాయపడ్డారు. దీనికి నిరసనగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం బిజెపి కార్యకర్తలు, రైతులు ఆందోళనను ఉధృతం చేశారు. రాస్తారోకోలు ధర్నాలు చేపట్టారు. అధిక సంఖ్యలో బిజేపి నాయకులు, కార్యకర్తలు, రైతులు అభిమానులు నిర్మల్‌కు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్పీ ఆఫీస్, కలెక్టరేట్ మంత్రి ఐకే రెడ్డి ఇంటి ముట్టడి చేయడానికి ప్రయత్నించగా పోలీసులు లాఠీ చార్జ్ చేసి కార్యకర్తలను, రైతులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. బైంసా నుండి అదనపు బలగాలని తెప్పించి ఎస్పీ, కలెక్టరేట్ మంత్రి ఇంటికి భద్రతను కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బిజెపి నాయకులను కార్యకర్తలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

### బిజెపి కార్యకర్తపై లాఠీ పడవన్వినుఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్

శనివారం నిర్మల్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పాయల్ శంకర్ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అడుగడుగునా బిజేపీ కార్యక్రమాలను అడ్డుకుంటున్న జోగు రామన్న పోలీసులను తన సొంత గుండాలుగా మలుచుకొని నా పై జిల్లాలోని బిజెపి కార్యకర్తలపై నాయకులపై దాడి చేయించడం జరిగిందని ఆరోపించారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన సొంత ఆస్తులను పెంచుకోవడం కొరకు నిర్మల్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్ తెర పైకి తీసుకోచ్చాడని, రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరిగినా అక్రమం జరిగినా దానిని అడ్డుకోవడంలో భారతీయ జనతా పార్టీ ముందు వరసలో ఉంటుంది. ఈ కారణంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు ఎక్కడ తనను ముంచుతాయో అని బిజెపి కార్యకర్తల చేతులు కాళ్లు విరిగే విధంగా గుండాలలాగా దాడి చేయడం జరిగింది. ఆ అమానుష దాడిని ఖండిస్తూ ఈ రోజు ఆదిలాబాద్ పట్టణంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టిన క్రమంలో పోలీసులు జోగు రామన్న తొత్తులుగా మాపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము ఎలక్షన్లకు మూడు నెలల సమయం ఉండగానే పోలీసుల వ్యవహార శైలి ఇంతలా ఉంటే ఎలక్షన్ల సమయంలో ఆదిలాబాద్ ప్రజలకు రక్షణ ఎవ్వరు ఇవ్వాలి, రక్షణ ఇవ్వాల్సిన పోలీసులే ఈ రోజు మాపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

### డికె ఆరుణను, ధర్మపురి అరవింద్‌ను, కడ్తాల్లోనే అడ్డగించిన పోలీసులు

మహేశ్వర్ రెడ్డి దీక్షకు మద్దతు తెలిపేందుకు వస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను, ఎంపీ ధర్మపురి అరవింద్‌ను పోలీసులు కడ్తాల్‌లోనే అడ్డగించారు. డీకే అరుణ వారితో వాగ్వివాదానికి దిగింది. అక్కడ నుండి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

### క్షీణించిన మహేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి

ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ దీక్ష 5వ రోజుకు చేరుకుంది. ఆయన ఆరోగ్య పరిస్థితి అంతకంతకు క్షీణిస్తుంది. ఏ క్షణాన్నైనా పోలీసులు ఆయన దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించే పరిస్థితి కనిపిస్తుంది. కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అధికార పార్టీ అహంకారంతో వ్యవహరిస్తూ రైతుల భూములను ఇండస్ట్రీలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సరైన సమయంలో గుణపాఠం చెప్తామని వారు అంటున్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 51 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,599కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,206మంది కోలుకోగా 1468 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,925కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,432కి చేరగా,80,21,764మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,173కి చేరింది.అందులో 68,34,219మంది కోలుకున్నారు.71,947మంది మరణించారు.

# లవ్‌జీహాద్‌కు తల్లితండ్రులు బలి

## యుపిలో దారుణం



**లక్నో, ఆగస్టు 20:** యుపిలో దారుణం చోటుచేసుకుంది. యూపి లోని సీతాపూర్‌లో ఇంట్లోనిద్రిస్తున్న వృద్ధ దంపతులపై కొందరు వ్యక్తులు ఇనుపరాడ్లు, కర్రలతో దాడిచేసారు. ఇంట్లోకి చొరబడి ఇనుపరాడ్లతో తీవ్రంగా కొట్టడంతో గాయపడిన వృద్ధ దంపతులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే ఈ దాడికి బాధిత దంపతుల కుమారుడు మరియు నిందితుల్లో ఒకరి కుమార్తెమధ్య నడిచిన ప్రేమ వ్యవహారమేనని తేలింది. అబ్బాస్, క్రముల్‌నిషా దంపతుల కుమారుడు కొన్నేళ్లక్రితం అదే ప్రాంతంలో ఉండే ఓ హిందూ యువతితో ప్రేమ వ్యవహారం నడిచేది. పెద్దలు అంగీకరించరని భావించి ఇంటినుంచి పరారయ్యారు. వారిని తిరిగి ఇంటికి తీసుకురాగలిగారు. తమ కుమారర్తెను మాయచేసి లేపుకుని పోయాడని యువతి కుటుంబసభ్యుల ఫిర్యాదుతోయ ఉవకుడిని జైలులోపెట్టారు. తర్వాత కొద్దిరోజులకు జైలునుంచి విడుదలయ్యాడు. ఆ యువకడిపై కక్ష పెంచుకున్న యువతి కుటుంబసభ్యులు యువకుడి కుటుంబం అంతుచూడాలనినిర్ణయించి రాత్రిపూట యువకుడి ఎంట్లోకి చొరబడి నిద్రిస్తున్న యువకుడి తల్లితండ్రులు అబ్బాస్, క్రముల్‌నిషాని ఇనుపరాడ్లు, కర్రలతో కొట్టిచంపారు. నిందితులను షౌకత్ రాంపాల్, సోదరుడు ఇర్ఫాన్ రాంపాల్; ఇర్షాద్ రాంపాల్‌గా గుర్తించారు. మరో ఇద్దరు నిందితులకోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులకు శిక్ష పడేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో కోపోద్రిక్తులైన స్థానికులు శాంతించారు.

# సినిమా రీరిలీజ్‌లపై ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఫిర్యాదు: నిర్మాత అప్పిరెడ్డి

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త :** సినిమాల రీ రిలీజ్‌లపై ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు మిస్టర్ ప్రగ్నంట్ సిని నిర్మాత అప్పిరెడ్డి తెలిపారు. చిన్న సినిమాలకు వీకెండ్ దొరకడమే కష్టమని, అలాంటి సమయంలో మళ్లీ రీ రిలీజ్‌లు అని పాత సినిమాలు తీసుకొస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మాట్లాడుతూ ఇందువల్ల చిన్న సినిమాలకు దెబ్బ పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను రీ రిలీజ్ సినిమాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ రీ రిలీజ్‌లు వీకెండ్స్ కాకుండా సోమ, మంగళవారాల్లో రిలీజ్ చేయాలని సూచించారు. వీకెండ్స్ రిలీజ్ చేస్తే అప్పుడు వచ్చే చిన్న సినిమాలకు ఎఫెక్ట్ పడుతోందని చెప్పారు. దయచేసి దీనిపై ఆలోచించాలని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌ను కోరారు. చిన్న చిత్రాలు రిలీజ్ అయ్యే రోజుల్లో పాత సినిమాలను రీ రిలీజ్ చేయవద్దని తెలిపారు. త్వరలో ఈ విషయమై ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేస్తానన్నారు. కాగా ఇటీవల పాత సినిమాలను రీ రిలీజ్‌లు చేస్తున్న సంగతి తెలిసిందే. ఒకప్పటి హిట్ సినిమాలు, క్లాసిక్ సినిమాలని రీ రిలీజ్ చేస్తున్నారు. అభిమానులు కూడా ఈ రీ రిలీజ్‌లకు భారీగా వస్తుండటంతో డబ్బులు కూడా బాగానే వస్తున్నాయి. దీంతో కొంత మంది ప్లాప్ సినిమాలు, అభిమానులకు కూడా నచ్చని సినిమాలని ప్రమోషన్స్ చేసి మరీ రీ రిలీజ్‌లు చేస్తున్నారు. ఈ విధంగా ఫ్యాన్స్ ఎమోషన్స్‌ను క్యాష్ చేసుకోవడానికి రీ రిలీజ్‌లు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తొలుత హీరోల పుట్టిన రోజులకో, ఏదో ఒక స్పెషల్ డేస్‌లోనే సినిమాలను రీ రిలీజ్ చేశారు. కానీ ఇప్పుడు సమయం, సందర్భం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు పాత సినిమాలను రీ రిలీజ్‌లు చేస్తున్నారు. అయితే ఈ రీ రిలీజ్‌ల వల్ల చిన్న సినిమాలపై బాగా ప్రభావం పడుతోంది. స్టార్ హీరోల సినిమాలు లేని సమయం చూసుకుని చిన్న సినిమాలు రిలీజ్ అవుతాయి. అది కూడా వీకెండ్స్‌లో పెద్ద హీరోల సినిమాలు లేని డేట్స్ దొరకడం కష్టం. కానీ అలాంటి డేట్స్ వచ్చినా ఇప్పుడు అవి కూడా రీ రిలీజ్‌లతో నింపేస్తున్నారు.

# గిరిజన మహిళపై పోలీసుల దాడి అమానుషం

- థర్డ్‌డిగ్రీ ఘటనపై విచారణ కమిటీ వేయాలి
- ధర్నా చేస్తున్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల





రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న వైఎస్ షర్మిల

**హైదరాబాద్ (సైదాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** గిరిజన మహిళను అర్ధరాత్రి అకారణంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి దాడి చేయడం అమానుషమని వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఎల్‌బినగర్ పోలీసుల చేతిలో గాయపడి బిఎన్‌రెడ్డినగర్‌లోని శ్యామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన మహిళ లక్ష్మిని ఆదివారం షర్మిల పరామర్శించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళలు స్వేచ్ఛగా తిరిగినప్పుడే మనకు అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ అన్నారు. మరి ఇలాంటి అమానుష సంఘటనలు జరుగుతుంటే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లా..రానట్లా అని ఆమె ప్రశ్నించారు. రక్షణగా ఉండాల్సిన పోలీసులే ఇలాంటి దారుణానికి పాల్పడితే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు రాజ్యాంగం అంటే గౌరవం లేదని, ఇండియన్ పీనల్ కోడ్ అంటే గౌరవం లేదని మండి పడ్డారు. మద్యం మత్తులోనే పోలీసులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. చర్యలు తీసుకుంటున్నామని చెప్పి ఒకరిద్దరు అమాయకులను సస్పెండ్ చేశారని అన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా మహిళపై థర్డ్ డిగ్రీ ఎలా ప్రయోగించారని, ఐపిసిలో మహిళలను కొట్టమని ఎక్కడ రాసారో చెప్పాలని ఆమె నిలదీశారు. అర్ధరాత్రి మహిళా పోలీసులు లేకుండా లక్ష్మిని ఎలా అదుపులోకి తీసుకుంటారని, పోలీసులు తప్పు చేస్తే శిక్ష పడాల్సిన అవసరం లేదా అని ఆమె ప్రశ్నించారు. తెలంగాణా పోలీసులు ఫ్రెండ్లీ పోలీసులు కాదని, పెళ్లి ఉందని బాధితురాలు వేడుకున్నా వదలలేదని, పోలీసులది పైశాచిక ఆనందమని ఆరోపించారు. బాధితురాలిని పరామర్శించడానికి తాను వస్తున్నట్లు తెలిసే మరో ఆసుపత్రికి తరలించారని అన్నారు. బాధితురాలికి వెంటనే ప్రభుత్వం నుంచి రూ.25లక్షల నష్ట పరిహారం ఇవా ్వలని డిమాండ్ చేశారు. బాధితురాలికి 120 గజాల స్థలం ఇస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పినట్లుగా తెలుస్తుందని, అయితే ఈ విషయాన్ని బహిరంగంగా ఎందుకు చెప్పడం లేదని షర్మిల ప్రశ్నించారు. లక్ష్మిపై థర్డ్ డిగ్రీ ఘటనపై వెంటనే విచణ కమిటీని వేయాలని, బాధితురాలికి న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. కాగా రోడ్డుపై బైఠాయించి ధరా ్నకు దిగడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో షర్మిలతో పాటు ధర్నా చేస్తున్న వారందరిని అదుపులోకి తీసుకుని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



బాధితురాలు లక్ష్మిని పరామర్శిస్తున్న బిఎస్‌పి చీఫ్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

## దాడికి పాల్పడిన పోలీసులను తొలగించాలి

## హోంమంత్రిని బర్తరఫ్ చేయాలి

## బాధితురాలికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

## బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (సైదాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. పోలీసుల చేతిలో గాయపడి బిఎన్‌రెడ్డినగర్‌లోని శ్యామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మిని ఆదివారం పరామరి ్శంచిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని అన్నారు. లక్ష్మిపై థర్డ్ డిగ్రీని ప్రయోగించిన పోలీసులను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే లక్ష్మి పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించిన తీరు అమానవీయమన్నారు. నగరం నడిబొడ్డున జరిగిన ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే హోంమంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. దొంగతనం కేసులో అరెస్టయి ఖదీర్ ఖాన్, మరియమ ్మ లాకప్‌డెత్‌లు పోలీసుల హత్యలేనని ఆయన ఆరోపించారు. పోలీసులు కేవలం బహుజనుల మీదనే దాడులకు పాల్పడుతున్నారని, లిక ్కర్ స్కాంలో వంద కోట్ల ముడుపులు చెల్లించిన కవితను మాత్రం ఇడి పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి విచారించారని ఆయన విమర్శించారు. దేశంలోని ఎక ్కడో జరిగే సంఘటనల గురించి స్పందించే ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు నగరంలో జరిగిన ఈ అమానుష సంఘటన గురించి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బాధితురాలి కుటుంబానికి బిఎస్‌పి అండగా ఉంటుందని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంట రాష్ట్ర కో ఆర్డి ్నేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర నాయకులు ధర్మేందర్, అధికార ప్రతినిధి అరుణ, నగర అధ్యక్షుడు చిరంజీవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లింగం, ఎల్‌బినగర్ ఇంఛార్జి జక్క యాదగిరిలు ఉన్నారు.

# అనాథగృహాల ఫౌండేషన్ పేర్లతో వసూళ్లు

- బెగ్గింగ్ ముఠా అరెస్టు
- లక్షా 22 వేల నగదు, స్థిరాస్తి పత్రాలు, రెండు ఆటోలు స్వాధీనం





వివరాలను వెల్లడిస్తున్న డిసిపి రమేష్, చిత్రంలో అడిషనల్ డిసిపి నర్సింహారావు, ఎసిపి శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్ (మలక్‌పేట), ఆగస్టు 20, ప్రభాతవార్త:** ప్రధాన కూడళ్లలో అనాథ గృహాల ఫౌండేషన్ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న బెగ్గింగ్ ముఠాను అరెస్టు చేసి వారి వద్దనుండి రూ. లక్షా 22 వేల నగదు, స్తిరాస్థి పత్రాలు, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్న సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి రూపేష్ వివరాలను వెల్లడించారు. మన్సూరాబాద్ ప్రాంతానికి చెందిన గడ్డి గణేష్ అమ్మ చేయూత ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా 2020లో సోదరులైన కేతావత్ రవి, కేతావత్ మంగు గణేష్ వద్దకు వచ్చి అమ్మ చేయూత ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు సేవ చేస్తున్నామని చెప్పి పెద్ద ఎత్తున నగదు వసూళ్లు చేయాలని పథకం రచించారు. దీంతో ఫౌండేషన్ లేబుల్స్‌తో ఉన్న కలెక్షన్ బాక్సులు, గుర్తింపు కార్డులు, విజిటింగ్ కార్డులను గణేష్‌కు ఇచ్చారు. దీంతో రవి, మంగు కొంతమంది మహిళా నిరుద్యోగులు, విద్యార్థులు, గృహిణులను కమిషన్ పద్ధతిన తమవద్ద నియమించుకుని వారికి ఫౌండేషన్ గుర్తింపు కార్డులు, బాక్సులు, విజిటింగ్ కార్డులను అందజేసి నగరంలోని ప్రధాన కూడళ్లలో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజల వద్దనుండి నగదు వసూళ్లు చేయాలని సూచించారు. ఉదయం నుండి రాత్రివరకు ప్రధాన కూడళ్లలో తిరుగుతూ నగదు వసూళ్లు చేసేవారు. నిత్యం వారి నివాసాలనుండి పికప్ చేసుకుని ప్రధాన కూడళ్లలో వారిని వదిలేసి మరల రాత్రి ఇంటికి తీసుకువచ్చేవారు. తర్వాత వారు సేకరించిన డబ్బు లెక్కించి అందులో వారు సేకరించిన మొత్తంలో 35 శాతం వాటాను ఇచ్చేవారు. అదే విధంగా వ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన క్యూఆర్ కోడ్‌ను సృష్టించి దానిని బాక్సులపై అతికించారు. కాగా వ్యవస్థాపకుడు గణేష్, రవి, మంగులు బిక్షాటన ద్వారా సేకరించిన నగదుతో నాదర్‌గుల్, బడంగ్‌పేట తదితర ప్రాంతాల్లో ప్లాట్లను కొనుగోలు చేసారు.

విశ్వసనీయ సమాచారంతో మూసారాంబాగ్‌వద్ద సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, మలక్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 10 మందిని అరెస్టు చేసి వారి వద్దనుండి 12 కలెక్షన్ బాక్సులు, రెండు ఆటోలు, రూ. లక్ష 22 వేల నగదు, 3 సెల్‌ఫోన్లు, సేల్ డీడ్ డాక్యుమెంట్లు, 7 వైట్ కోట్స్, 5 ఫౌండేషన్ గుర్తింపు కార్డులు, 150 విజిటింగ్ కార్డులు తదితర వాటిని స్వాధీనం చేసుకున్నారు. సౌత్ ఈస్ట్‌జోన్ డిసిపి రూపేష్ పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధకిషన్‌రావు, అడిషనల్ డిసిపి ఎవిఆర్ నరసింహారావు, మలక్‌పేట ఎసిపి శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్, టాస ్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చిట్టి బురా తదితరులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

